www.bhadradrinews.com

భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily — శనివారం, అక్టోబర్ 31, 2026







స్వర్ణలత

అంకిత భావానికి ప్రతీక

విధి నిర్వహణలో ఆమెదో "ప్రత్యేకత"

- ఐసీడీఎస్ లో ఉద్యోగ ప్రస్థానం
- అంచెలంచెలుగా సాధించుకున్న ఉన్నత స్థానం
- ప్రతిభా పట్టుదలలే ప్రామాణికంగా
- బాధ్యతల నిర్వహణలో పారదర్శకంగా
- ఉత్తమ సేవలకు కేరాఫ్ అడ్రస్ గా
- ఆదర్శవంతమైన పనితీరుతో మన్ననలు
- సుదీర్ఘమైన ఉద్యోగ ప్రస్థానం
- పనిచేసిన ప్రతిచోటా ప్రశంసలు
- ఉత్తమ పనితీరుకు అద్దం పట్టిన అవార్డులు
- స్త్రీ శిశు సంక్షేమ శాఖలో 'లెనినా "మార్క్
- అద్భుతమైన పనితీరుతో పలువురికి ఆదర్శం
- ఉత్తమ అధికారిణి గా గుర్తింపు





4,5,8

విధి నిర్వహణలో నిబద్ధత.... అంకితభావంతో పని చేసే తత్వం... ఉత్తమ సేవలే ప్రామాణికంగా పనితీరుకు పదును పెట్టే నైజం... బాధ్యతాయుతమైన సేవలకు ప్రతిరూపం.... ప్రభుత్వ ఉద్యోగిగా అనుకున్నది సాధించే లక్ష్యంతో అంచలంచెలుగా ఎదుగుతూ దిగ్విజయంగా వృత్తిపరమైన అంశాలలో ఎన్నో ప్రశంసలు అభినందనలు అందుకున్న ఓ మహిళ అధికారి తన ఉద్యోగ బాధ్యతలను పూర్తిస్థాయిలో విజయవంతంగా ముగించిన అరుదైన వ్యక్తిగా కీర్తిని అందుకుంటున్నారు. ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తున్న సమయంలో విశ్వసనీయతనే కొలమానంగా తీసుకొని అంకిత భావంతో పనిచేస్తూ అనేక సందర్భాలలో ఉన్న తాధికారుల మెప్పును పొందిన ఆమె రాజీలేని విధులను నిర్వర్తించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖలో ఒక సూపర్వైజర్ స్థాయి ఉద్యోగిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆమె జిల్లా స్థాయి అధికారులతో పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా అవార్డులకి అలుపు తెప్పించిన ఆమెపై భద్రాద్రి న్యూస్ అందిస్తున్న ప్రత్యేక కథనం..

భద్రాద్రి న్యూస్ స్పెషల్ ఫోకస్

నివాస్ బట్టు

సీనియర్ జర్నలిస్ట్, 9281455436





www.bhadradrinews.com
భద్రాద్రి న్యూస్
తెలుగు దినపత్రిక
Bhadradrinews Telugu Daily
Bhadradri News
శనివారం
అక్టోబర్-31-2026





అంకిత్ మార్క్ అభివృద్ధి

ప్రగతి పథంలో భద్రాద్రి



















అంకిత్ మార్క్ అభివృద్ధి

ప్రగతి పథంలో భద్రాద్రి

ఏడాదికి ముందే ఎన్నో అద్భుతాలు

special story

- క్రమం తప్పని కార్యాచరణ
- ప్రజల చెంతకే పరిపాలన
- తప్పు చేస్తే కఠిన వైఖరి
- సమస్యల పరిష్కారంలో ఆయనదో ప్రత్యేక శైలి
- పాలనలో పారదర్శకత
- విధి నిర్వహణలో నిబద్ధత
- నిరంతర సమీక్షలు
- క్రమం తప్పని పర్యటనలు
- పాలనాధికారిగా పవర్ ఫుల్ రోల్
- భద్రాద్రి కలెక్టర్ అంకిత్ పై "స్పెషల్ ఫోకస్ "

పారదర్శకతే ప్రామాణికంగా నిబద్ధతకు నిలువుట ద్దంగా భద్రాద్రి జిల్లా అభివృద్ధే లక్ష్యంగా అనునిత్యం క్రమం తప్పని కార్యాచరణలతో ఒక అరుదైన పరి పాలనాధికారి పాత్రను పోషిస్తున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్.. విధి నిర్వహ ణలో మొక్కుబడి తంతుకు అవకాశం లేకుండా చిత్తశుద్ధితో పనిచేసే దృక్పథాన్ని అలవర్చుకునే దిశగా జిల్లా అధికార యంత్రాంగానికి తనదైన శైలిలో దిశా నిర్దేశం చేస్తూ ఒక పవర్ ఫుల్ రోల్ తో పయనిస్తున్న కలెక్టర్ భద్రాద్రిని అన్ని రంగాల్లో ముందుంచేలా చేస్తున్న ప్రయత్నాలు నిజంగా అభినందనీయం. భద్రాద్రి కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి ఇంకా ఏడాది పూర్తి కాకముందే విధి నిర్వహ ణలో ఎన్నో అద్భుతాలకు ఆయన శ్రీకారం చుట్టారు. క్రమం తప్పని పర్యటనలు ఖచ్చితమైన పర్యవేక్షణలు ఆయన పాలనకే ఒక ప్రత్యేకత. అభివృద్ధే మంత్రంగా అన్ని రంగాలపై పట్టు బిగిస్తూ ప్రజా అనుకూల పాలనవైపు అడుగులు వేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ పై భద్రాద్రి న్యూస్ స్పెషల్ ఫోకస్..

భద్రాద్రి న్యూస్, స్పెషల్ ఫోకస్

ఆయన బాధ్యతలు చేపట్టి ఇంకా ఏడాది కూడా పూర్తి కాలేదు. జిల్లా పాలనాధికారిగా ఒక ప్రత్యేకమైన శైలితో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కలెక్టర్ అంకిత్ అభివృద్ధి బాటలు వేసే దిశగా వేస్తున్న అడుగులు జిల్లాలో ఒక ప్రత్యేకమైన పాలన కు నిలువుటదలా కనిపి స్తుంది. ఫిబ్రవరి 26న కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన ఆయన కరుడుగట్టిన కార్యదీక్షతో ఒక ప్రత్యేక కార్యాచరణ రూపొందించు కొని దాని అమలుకు శ్రీకారం చుట్టారు. కేవలం కార్యాలయా నికే పరిమితం కాకుండా క్షేత్రస్థాయి సందర్శనతో ప్రభుత్వ శాఖలను అప్రమత్తం చేస్తూ అభివృద్ధి కార్య చరణను అమలు చేస్తూ పోతున్నారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించే ఉద్యోగుల పట్ల కఠిన వైఖరిని అవలంబించే ఆయన ప్రతి శాఖలో ఉద్యోగుల పనితీరుపై క్రమం తప్పని పర్యవే క్షణ చేస్తూ ఉంటారు. ప్రజా సమస్యల పరి ష్కారానికి వేదికగా మారిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వినతలకు సంబం ధించిన పరిష్కారాల విషయంలో రాజీ లేని అడుగులు వేస్తున్నారు. వైద్యశాలలు పాఠ శాలల పనితీరుపై ప్రత్యేక శ్రద్ధను కనపరు స్తున్న ఆయన తనిఖీలతో పరిస్థితులను సక దిత్తున్నారు కలెక్టర్ క్రమం తప్పని పర్యట నలు సమీక్షలు తనిఖీల నేపథ్యంలో నిర్లక్ష్యపు ఉద్యోగులకు చమటలు పడుతు న్నాయి. గోదావరి వరదలు భద్రాచలం రామాలయంకు సంబంధించి జరుగుతున్న పునరుద్ధరణ పనులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టిన భక్తులకు భరోసా ఇచ్చే దిశగా చర్యలు చేపడుతున్నారు. వివిధ శాఖల పని తీరుపై సమీక్షలు చేస్తూ ఆయా శాఖల పురో గతికి సంబంధించిన కార్యక్రమాలపై దృష్టి పెట్టి వాటి అమలు కోసం కలెక్టర్ చేస్తున్న ప్రయత్నాలకు సానుకూల ఫలితాలు వస్తున్నాయి. క్షేత్రస్థాయి పాలనపై దృష్టి పెట్టి ప్రభుత్వ శాఖల ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుం టున్నారు. ప్రధానంగా ప్రభుత్వ ఆసుప త్రులు పాఠశాలల పనితీరు మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకుంటున్న ఆయన సామాన్యుల కు ఆయా సేవలు పూర్తిస్థా యిలో అందుబాటులోకి రావాలనే దృక్పథంతో పనిచేస్తున్నారు. భూ సర్వేలు రెవెన్యూ అటవీ భూవివాదాలు వాటి పరి ష్కారాల కోసం ప్రత్యేకంగా ఆలోచన చేస్తూ సమస్యలు రాకుండా వివాదాలకు తావు లేకుండా చూస్తున్నారు.

సమన్వయంతో ముందుకు

జిల్లా అభివృద్ధి లక్ష్యంగా కలెక్టర్ అంకిత్ అన్ని కీలక శాఖల సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. ఆయా శాఖల పరిధిలో సాగుతున్న అభివృద్ధి పనుల పై పర్యవేక్షణ చేస్తూ పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నారు. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని కలెక్టర్ అంకిత్ చేస్తున్న ప్రయత్నాలు భద్రాద్రి జిల్లా అభివృద్ధికి మరింత దోహదప డేలా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు

భద్రాచలం పై ప్రత్యేక దృష్టి

జిల్లాలో దక్షిణ అయోధ్యగా పేరు ఉన్న భద్రాచలం పై కలెక్టర్ అంకిత్ ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నారు. ముఖ్యంగా గోదావరి వరదల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అందుకు అనుగు ణంగా అధికార యంత్రాంగాన్ని సంసిద్ధం చేస్తూ స్వయం సహాయక చర్యల్లో పాల్గొంటూ కలెక్టర్ ప్రభుత్వ యంత్రాంగానికి భరోసాగా నిలుస్తూ ప్రజలు సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు భద్రా చలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పునరుద్ధరణ పనుల పురోగతిపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారు జిల్లాలో అత్యంత ప్రాధాన్యతా పరమైన అంశాల్లో రామాలయ అభివృద్ధి ఒకటి ఆయా పనులు పారదర్శకంగా జరిగేలా రాబోయే పుష్కరాలు నాటికి వాటిని పూర్తిచేసేలా సంబంధిత చేస్తూ ఆదేశాలు ఇస్తూ కలెక్టర్ తీసుకుంటున్న చొరవ అభినందనీయం.

పారదర్శకతకు పట్టం

సమాచార హక్కు చట్టం అమలులో పారదర్శక తను పాటించిన కలెక్టర్ చర్యల కారణంగా ఆయన రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత పాటించడం సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచడం వంటి కార్యక్రమాల్లో క్రియాశీలక పాత్ర పోషించిన నేపథ్యంలో సమాచార హక్కు వారోత్సవాలు 2026 లలో భాగంగా గవర్నర్ చేతుల మీదుగా కలెక్టర్ అవార్డు అందుకున్నారు

స్వర్ణలత

అంకిత భావానికి ప్రతీక

విధి నిర్వహణలో ఆమెదో "ప్రత్యేకత"

- ఐసీడీఎస్‌లో ఉద్యోగ ప్రస్థానం
- అంచెలంచెలుగా సాధించుకున్న ఉన్నత స్థానం
- ప్రతిభా పట్టుదలలే ప్రామాణికంగా
- బాధ్యతల నిర్వహణలో పారదర్శకంగా
- ఉత్తమ సేవలకు కేరాఫ్ అడ్రస్ గా
- ఆదర్శవంతమైన పనితీరుతో అందరి మన్ననలు
- సుదీర్ఘమైన ఉద్యోగ ప్రస్థానం
- పనిచేసిన ప్రతిచోటా ప్రశంసలు
- ఉత్తమ పనితీరుకు అద్దం పట్టిన అవార్డులు
- స్త్రీ శిశు సంక్షేమ శాఖలో 'లెనినా"మార్క్
- అద్భుతమైన పనితీరుతో పలువురికి ఆదర్శం
- ఉత్తమ అధికారిణి గా గుర్తింపు















సుదీర్ఘ ప్రస్థానం.. అరుదైన అధ్యాయం

ఉద్యోగ నిర్వహణలో భాగంగా సుదీర్ఘమైన పయనాన్ని సాగించిన స్వర్ణలత లెనినా ఒక అరుదైన అధ్యాయాన్ని రచించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ లోని అనేక ప్రభుత్వ నిర్దేశిత బృహత్తరమైనకార్యక్రమా లను తూచా తప్పకుండా పాటించి బాధ్యతాయుతమైన వ్యక్తి పరమైన ధర్మాన్ని పాటించిన ఆమె పలువురికి ఆదర్శంగా నిలిచారు కలెక్టర్లు మంత్రుల చేతుల మీదుగా ఎన్నో ప్రశంసలు అవార్డులు అందుకున్న స్వర్ణలత స్త్రీ శిశు సంక్షేమ శాఖలో బాలల సంక్షేమం మహిళల సంరక్షణ పట్ల తీసుకున్న చర్యలు అమోఘం. ఉద్యోగం అంటే మొక్కుబడి తంతుగా చేసే ప్రక్రియ కాదని చేసే పని పారదర్శకంగా ఉండాలన్నది అభిమతంగా భావించి అందుకు అనుగుణంగా నిర్వర్తించిన విశ్వసనీయతతో కూడిన విధుల కారణంగా అవార్డులన్నీ ఆమె వెంటే పరుగులు తీశాయి క్రింది స్థాయి నుండి ఉద్యోగ ప్రయాణాన్ని ప్రారంభించి ఆటుపోటుల నడుమ అకుంఠిత దీక్షతో ఉన్నతమైన స్థానాన్ని అధిరోహించి ఉద్యోగ ప్రస్థానంలో తనకంటూ ఓ ప్రత్యేకమైన అధ్యాయాన్ని సృష్టించుకున్న ఆమెకు పదవీ విరమణ శుభాకాంక్షలు..

సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో మజిలీలు

ఐసీడీఎస్ సూపర్వైజర్ గా ఉద్యోగ ప్రయాణాన్ని ప్రారంభించిన లెనినా అనేక జిల్లాల్లో పలు హోదాల్లో బాధ్యతలు నిర్వహించారు. సుదీర్ఘ కాలం పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పనిచేసిన ఆమె ములుగు వరంగల్ మహబూబాబాద్ జిల్లాలో జిల్లాస్థాయి అధికారిణి గా బాధ్యతలు నిర్వర్తించారు. పనిచేసిన ప్రతిచోట తన పనితీరుతో ప్రశంసలను అందిపుచ్చుకుంటూ ప్రభుత్వ దిశా నిర్దేశానికి అనుగుణంగా విధులను నిర్వర్తిస్తూ వెళ్లిన నేపథ్యంలో ఆమె ఉత్తమ సేవలకు అనేక రకాల గుర్తింపులు లభించాయి.









విధి నిర్వహణలో నిబద్ధత.... అంకితభావంతో పని చేసే తత్వం... ఉత్తమ సేవలే ప్రామాణికంగా పనితీరుకు పదును పెట్టే నైజం... బాధ్యతాయుతమైన సేవలకు ప్రతిరూపం.... ప్రభుత్వ ఉద్యోగిగా అనుకున్నది సాధించే లక్ష్యంతో అంచలంచెలుగా ఎదుగుతూ దిగ్విజయంగా వృత్తిపరమైన అంశాలలో ఎన్నో ప్రశంసలు అభినందనలు అందుకున్న ఓ మహిళ అధికారి తన ఉద్యోగ బాధ్యతలను పూర్తిస్థాయిలో విజయవంతంగా ముగించిన అరుదైన వ్యక్తిగా కీర్తిని అందుకుంటున్నారు. ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తున్న సమయంలో విశ్వసనీయతనే కొలమానంగా తీసుకొని అంకిత భావంతో పనిచేస్తూ అనేక సందర్భాలలో ఉన్నతాధికారుల మెప్పును పొందిన ఆమె రాజీలేని విధులను నిర్వర్తించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖలో ఒక సూపర్వైజర్ స్థాయి ఉద్యోగిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆమె జిల్లా స్థాయి అధికారులతో పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా అవార్డులకి అలుపు తెప్పించిన ఆమెపై భద్రాద్రి న్యూస్ అందిస్తున్న ప్రత్యేక కథనం..

గుర్తింపునిచ్చి న ఎన్నో కార్యక్రమాలు

సుదీర్ఘ ఉద్యోగ ప్రయాణంలో అంగన్వాడీల సంక్షేమం కోసం ప్రభుత్వం ఉద్దేశించిన పలు కార్యక్రమాలను తూచా తప్పకుండా పాటించడం ద్వారా గుర్తింపు లభించింది.

- ప్రతి అంగన్వాడీ కేంద్రంలో షాక్ పిట్ రైన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టం ఏర్పాటు
- అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో త్రాగునీరు విద్యుత్ సౌకర్యం టాయిలెట్స్ ఏర్పాటు
- 350 కేంద్రాల్లో పోషణ్ వాటికలు ఏర్పాటు
- క్యాలెండర్ ప్రకారం అన్ని కార్యక్రమాలను నిర్వహించడం
- జాతీయ బాలికల దినోత్సవం బ్రెయిలీ దే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంగన్వాడీ బాట తల్లిపాల వారోత్సవాలు అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం పోషణ మాసం పోషణ పక్షం అమ్మ మాట అంగన్వాడీ బాట అంతర్జాతీయ వి వ్యాంగుల దినోత్సవం వంటి కార్యక్రమాల నిర్వహణ
- స్త్రీ కిశోర బాలికల్లో రక్తహీనత నివారణ చర్యలు
- అంగన్వాడీ చిన్నారులకు తొలిముద్దు పథకం కింద బ్రేక్ ఫాస్ట్ పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభం
- మహిళలకు సఖీ కేంద్రం ద్వారా సేవలు అనాధ మహిళలకు వృత్తి కోర్సులో శిక్షణ కార్యక్రమాలు
- ఆపదలో ఉన్న పిల్లలకు భరోసా బాల కార్మికులు బాల్య వివాహాలు అక్రమ దత్తతలు బాలల అక్రమ రవాణా బాలలపై హింస వీధి బాలలకు అనాధ బాలలకు ఆశ్రయం వంటి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి
- దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు వృద్ధాశ్రమాల సౌకర్యాలు పర్యవేక్షణ 14567 హెల్ప్ లైన్ ద్వారా వృద్ధుల సమస్యలు తెలుసుకోవడం జిల్లాలో అర్హులందరికీ సీనియర్ సిటిజన్ గుర్తింపు కార్డు మంజూరు చేయడం వంటి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి
- ట్రాన్స్ జెండర్ కి గుర్తింపు కార్డులు మంజూరు వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు రూ.75,000 ఆర్థిక సహాయం లాంటి కార్యాచరణలో ముందున్నారు

సూపర్వైజర్ గా ఉద్యోగ ప్రయాణం

ఐసీడీఎస్ సూపర్వైజర్ గా తన ఉద్యోగ ప్రయాణాన్ని ప్రారంభించినే స్వర్ణలత లెనినా వివిధ జిల్లాల్లో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించారు

- 2009.. సిడిపిఓ బూర్గంపాడు
- 2010 సిడిపిఓ కొత్తగూడెం
- 2012 సిడిపిఓ బూర్గంపాడు
- 2016-18 డిడబ్ల్యుఓ మహబూబాబాద్
- 2018-19 సిడిపిఓ కొత్తగూడెం
- 2020-21 డిడబ్ల్యుఓ మహబూబాబాద్
- 2022-23 డిడబ్ల్యుఓ కొత్తగూడెం
- 2024 ములుగు జిల్లా అధికారిణి
- 2024లో ప్రమోషన్ ద్వారా కొత్తగూడెం అసిస్టెంట్ డైరెక్టర్గా పదోన్నతి జిల్లా సంక్షేమ అధికారిణి గా బాధ్యతలు



పూర్తి పేరు : శ్రీమతి జడ మాధవి స్వర్ణలత లెనినా

పుట్టిన తేదీ : 25.10.1965
తల్లిదండ్రులు : ప్రకాశం-శిరోమణి
విద్యాభ్యాసం : ఎంఏ బీఈడీ
1 నుండి 10 వరకు : జడ్పీ హెచ్ఎస్ కారేపల్లి
ఇంటర్మీడియట్ డిగ్రీ పీజీ :
ఖమ్మం ప్రభుత్వ మహిళా కళాశాల
బీఈడీ : పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతి
మొదటి ఉద్యోగంలో చేరిన తేదీ. 09061989
చివరి హోదా : జిల్లా సంక్షేమ శాఖ అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ (డబ్ల్యూ. సి డి ఎస్ సి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా









భద్రాద్రి న్యూస్ స్పెషల్ ఫోకస్

నివాస్ బట్టు
సీనియర్ జర్నలిస్ట్, 9281455436

ప్రతిభ పట్టుదలే ఆభరణాలుగా పనిచేసే తత్వాన్ని నిత్య కృత్యంగా మార్చుకొని ఒక సాధారణ ఉద్యోగినిగా ప్రస్థానాన్ని ప్రారంభించి ఓ జిల్లా స్థాయి అధికారిణి గా నిబద్ధతతో కూడిన వృత్తి ధర్మాన్ని నిర్వర్తించిన జడ మాధవి స్వర్ణలత లెనినా తన సుదీర్ఘ ఉద్యోగ పయనంలో అధిరోహించిన శిఖరాలు ఎన్నో ఎన్నో. బాధ్యతాయుతమైన ఆమె పనితీరు స్వర్ణలత అనే ఆమె పేరుకు తగ్గట్టుగా ఆభరణంగా మారింది. తన ఆశయాలకు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా విధుల పట్ల విశ్వసనీయతను ప్రదర్శించిన ఆమె ఒక సక్సెస్ ఫుల్ ఉద్యోగినిగా కీర్తిశిఖరాలను అధిరోహించి పదవీ విరమణ పొందుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఏపీపీఎస్సీ ద్వారా స్త్రీ శిశు సంక్షేమ శాఖలో సూపర్వైజర్ గా తన ఉద్యోగ ప్రయాణాన్ని ప్రారంభించి ఉత్తమ సేవలే లక్ష్యంగా పనిచేస్తూ ఎన్నో ప్రశంసలు అందుకున్న ఆమె అంకితభావంతో కూడిన పనితీరుకు చిరునామాగా మారారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ గా ప్రారంభమైన ఆమ ఉద్యోగ పయనం అనేక ప్రాజెక్టులలో సిడిపిఓ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ జిల్లా అధికారిణి స్థాయికి ఎదిగారు. ఖమ్మం జిల్లాలో విద్యాభ్యాసం చేసి అదే ఉమ్మడి ఖమ్మం ప్రస్తుత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దీర్ఘకాలికంగా పనిచేసిన ఘనతను ఆమె దక్కించుకున్నారు. ఆమె విద్యాభ్యాసం ప్రజాసేవ ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్రంగా సాగడ విశేషం. అంగన్వాడి కేంద్రాల పనితీరును మెరుగుపరిచే దృక్పథంతో ఆయా కేంద్రాల్లో ఆమె చేసిన అనేక సామాజిక దృక్పథ బాధ్యతాయుతమైన కార్యక్రమాలు ఇప్పటికీ ప్రశంసలకు నోచుకుంటున్నాయి.

www.bhadradrinews.com
భద్రాద్రి న్యూస్
తెలుగు దినపత్రిక
Bhadradrinews Telugu Daily
Bhadradri News
శనివారం
అక్టోబర్-31-2026



సైబర్ నేరాలకు చెక్

ఎస్పి స్పెషల్ "ఫోకస్"

- సైబర్ వారియర్స్ తో జిల్లా బాస్
- నేరాల నియంత్రణకు దిశా నిర్దేశం
- కేసుల పురోగతిపై సమీక్ష

- పెండింగ్ ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత
- పోలీస్ స్టేషన్ స్థాయిలోనే న్యాయం జరిగేలా కృషి
- సైబర్ హెల్ప్ లైన్ ఫిర్యాదులపై తక్షణ స్పందన



1930
సైబర్ హెల్ప్ లైన్



భద్రాద్రి న్యూ స్పెషల్ ఫోకస్

సైబర్ నేరాలకు చెక్ పెట్టే దిశగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. సైబర్ బాధితులకు తక్షణ సహాయం అందేలా చూడాల్సిన గురుతర బాధ్యతను గుర్తించాలని సైబర్ వారియర్స్ కు సూచిస్తున్నారు. సైబర్ నేరాల బాధితులు పోలీస్ స్టేషన్ కు వచ్చినప్పుడు మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలు సావధానంగా విని స్టేషన్ స్థాయిలోని అది పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.. 1930 సైబర్ హెల్ప్ లైన్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి ఆర్థిక సైబర్ మోసాల బాధితులకు అండగా ఉండాల్సిన గురుతర బాధ్యతను గుర్తుతెరగాలని సంబంధిత అధికారులకు ఎస్పీ సూచనలు చేస్తున్నారు. సైబర్ నేరాల విషయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని బాధితులకు న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకునేలా పోలీస్ శాఖ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలకు వివరించి దిశగా ఎస్పీ ప్రయత్నిస్తున్నారు.

సైబర్ నేరాలపై విస్తృత అవగాహన

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించి దిశగా సైబర్ సెల్ సీఐ నరేష్ విస్తృతమైన ప్రచారం చేస్తున్నారు.. సైబర్ నేరాలు ఏరకంగా జరుగుతాయి వాటిని ఎదుర్కొనేందుకు ప్రజలు ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి . సైబర్ నేరాల బారిన పడిన తర్వాత పోలీసులు ఎలా సంప్రదించాలి అనే విషయాలపై అవగాహన కల్పించే దిశగా సిఐ చేస్తున్న ప్రయత్నాలు ప్రజల అప్రమత్తం అయ్యేందుకు దోహదపడుతున్నాయి. సైబర్ నేరాల నియంత్రి దిశగా తీసుకోవలసిన చర్యలను విస్తృతంగా ప్రచారం చేస్తున్న సీఐ నేరాల నియంత్రణకు సైతం శ్రీకారం చుట్టారు.





ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంతికే పరిమితం కాకుండా సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు కొంగర పురుషోత్తం రావు, రిటైర్డ్ ఎన్పీడీసీఎల్ జీఎం కొంగర రామచంద్ర రావు కుటుంబ సభ్యులు. కుటుంబ సభ్యుల ఆర్థిక, నైతిక సహకారంతో రూపొందించిన అధ్యక్షతన, కుటుంబ సభ్యుల ఆర్థిక, నైతిక సహకారంతో జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాల నిర్మాణం, పునరుద్ధరణకు తోడ్పాటునందిస్తూ చిన్నారుల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నారు.

భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 29 , (భద్రాద్రి న్యూస్)



● గంగమ్మ కాలనీలో నూతన కేంద్రం ●

రిటైర్మెంట్ తర్వాతా సేవా ప్రస్థానం!

- గిరిజన చిన్నారుల భవిష్యత్తు కోసం అంగన్వాడి కేంద్రాల నిర్మాణం
- కొంగర పురుషోత్తం రావు, కొంగర రామచంద్ర రావు కుటుంబం ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు

లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని గంగమ్మ కాలనీలో 2020లో రూ.1.20 లక్షల వ్యయంతో నూతన అంగన్వాడి కేంద్రాన్ని నిర్మించారు. కొత్తూరులో అంగన్వాడి భవనం: లక్ష్మీదేవిపల్లి మండలం బాబోజీ తండా గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో 2026లో రూ.1.50 లక్షల వ్యయంతో నూతన అంగన్వాడి భవనాన్ని నిర్మించారు. మునియా తండా, దూదియా తండాల్లో పునరుద్ధరణ: లక్ష్మీదేవిపల్లి మండలం దూదియాతండా గ్రామపంచాయతీ పరిధిలోని మునియా తండా, దూదియా తండా అంగన్వాడి కేంద్రాల పునరుద్ధరణకు రూ.1.20 లక్షల వ్యయంతో సహకరించి వసతుల మెరుగుదలకు తోడ్పడ్డారు. రాజీవ్ నగర్‌లో మరో కేంద్రం: బూర్గంపాడు మండలం ఉప్పుసాక గ్రామపంచాయతీ పరిధిలోని వలస ఆదివాసీ గ్రామమైన రాజీవ్ నగర్‌లో రూ.2 లక్షల వ్యయంతో నూతన అంగన్వాడి కేంద్రాన్ని నిర్మించి గిరిజన చిన్నారులకు ఉపయోగపడేలా అందుబాటులోకి తీసుకొచ్చారు.







చిన్నారుల ఎదుగుదలకు అంగన్వాడి కేంద్రాలు కీలకం

అంగన్వాడి కేంద్రాలు చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు ప్రాథమిక బాల్య విద్యకు పునాది వేస్తాయి. తల్లులు, పిల్లలకు అవసరమైన సేవలను చేరువ చేయడంలోనూ కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఇలాంటి కేంద్రాలు అందుబాటులో ఉండటం చిన్నారుల ఎదుగుదలకు ఎంతో అవసరం. ఈ విషయాన్ని గుర్తించిన కొంగర పురుషోత్తం రావు, కొంగర రామచంద్ర రావు కుటుంబ సభ్యులు ప్రభుత్వ సేవలకు తమ వంతు సహకారం అందిస్తూ సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. ఉద్యోగ జీవితంలో సంపాదించిన అనుభవంతో పాటు సేవా దృక్పథాన్ని కొనసాగిస్తూ ప్రజోపయోగ కార్యక్రమాలకు ప్రాధాన్యత నిస్తున్నారు. రిటైర్మెంట్ తర్వాత కూడా గిరిజన చిన్నారుల సంక్షేమం కోసం నిర్మాణాత్మక సేవలు అందిస్తున్న ఈ కుటుంబం కృషిని స్థానికులు అభినందిస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని గ్రామాలకు విస్తరించి గిరిజన చిన్నారులకు మెరుగైన వసతులు అందుబాటులోకి రావాలని ఆకాంక్షిస్తున్నారు. సేవకు పదవీ విరమణ లేదు.. సమాజం పట్ల బాధ్యతకు అంతం లేదు అనే సందేశాన్ని తమ సేవా కార్యక్రమాల ద్వారా ఈ కుటుంబం చాటిచెబుతోంది.

నిర్మాణం, పునరుద్ధరణకు ఆర్థిక సహకారం

గిరిజన ప్రాంతాల్లో చిన్నారులకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో ఈ కుటుంబం పలు గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాల నిర్మాణం, పునరుద్ధరణ కార్యక్రమాలకు సహకరించింది.





www.bhadradrinews.com
భద్రాద్రి న్యూస్ తెలుగు దినపత్రిక
Bhadradrinews Telugu Daily









అవార్డులకే అలుపొచ్చేలా..

భద్రాద్రి న్యూస్ స్పెషల్ ఫోకస్

ఐసీడీఎస్ లు తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించిన లేనినా తన వృత్తి ధర్మంలో చూపించిన అంకితభావానికి ప్రతిఫలంగా ఎన్నో అవార్డులను పొందారు. అవార్డులకే అలుపొచ్చాయా అన్న రీతిలో ఆమె మ సాధించిన విజయాలు నిలువెత్తు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి.









- ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని 2010 జూలై 11న కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సిడిపిఓ అవార్డు
- 2012 రిపబ్లిక్ డే నాడు ఉత్తమ సిడిపిఓ అవార్డు
- 2013 ఆగస్టు 15 కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు
- 2014 జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం నాడు మరో అవార్డు
- 2014లో తల్లిపాల వారోత్సవాలను వినూత్నంగా నిర్వహించినందుకు గాను జాతీయ ప్రశంసా మెమెంటో
- 2015లో అప్పటి స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదగా ఉత్తమ సిడిపిఓ అవార్డు
- 2017 జనవరి 26న మహబూబాద్ జిల్లా ఉత్తమ అధికారిణి గా కలెక్టర్ ప్రీతి మీనా గారి చేతుల మీదుగా అవార్డు
- 2018-19లో పోషణ అభియాన్ లో రాష్ట్రస్థాయి బెస్ట్ కన్వర్జేన్స్ అవార్డును కమిషనర్ దివ్య దేవరాజన్ చేతుల మీదుగా అందుకున్నారు
- 2021 ఆగస్టు 15 లో మహబూబాద్ జిల్లాలో మంత్రి సత్యవతి రాథోడ్ చేతుల మీదుగా అవార్డు
- 2023 జూన్ లో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కలెక్టర్ చేదు మీదుగా అవార్డు ప్రధానం
- 2024 మార్చి 14న మంత్రి సీతక్క ద్వారా హైదరాబాద్ రవీంద్రభారతి లో ఉమెన్ ఎచీవర్ అవార్డు.
- 2024 సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు
- 2025 జనవరి 26న కలెక్టర్ నుండి అవార్డు
- 2025 ఆగస్టులో సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ జితేష్ పాటిల్ చేతుల మీదుగా అవార్డు
- 2025 నవంబర్ లో జాల్ సంచయ్-జాన్ భగీదరి అవార్డును అంగన్వాడిలో సోప్ పిట్స్ ఏర్పాటు చేసిన సందర్భంగా కలెక్టర్ జితేష్ పాటిల్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది
- 2026 ఆగస్టు 17న మంత్రి తుమ్మల నాగేశ్వర చేతుల మీదుగా ప్రశంసా పత్రం









చెంగపొంగు సైదులు(ఎడిటర్), భద్రాద్రి న్యూస్ తెలుగు దినపత్రిక 63023 29046